విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
మంగళవారం 26 - 11 - 2024



# పేకాట స్థావరంపై మెరుపు దాడులు

## రూ. 13,18,560/-నగదు - 26 మంది పేకాటరాయుళ్లు అరెస్టు

శింగనమల, నవంబర్ 25 (అనంతప్రభ)
అనంతపురం జిల్లాలో మొబైల్ గ్యాంబ్లింగ్ పై జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ప్రత్యేక టీం శింగనమల మండలం ఇరువెందుల గ్రామ శివార్లలోని పేకాట స్థావరంపై నిన్న అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ. 13,18,560/- నగదు, కారు, 4 మోటార్ సైకిళ్లు, 23 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. 26 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు.

ప్రస్తుతం పరారీలో ఉన్న తాడిపత్రికి చెందిన ఖాదర్ మొబైల్ గ్యాంబ్లింగ్ నిర్వాహకుడు. ఇతని అనుచరుడు ఆది. ఇతనికి తాగుడు, తదితర వ్యసనాలు ఉన్న కారణంగా డబ్బు సులువుగా సంపాదించే పనులకు పూనుకున్నాడు. ఎలాంటి కష్టం లేకుండా సులువైన మార్గాన్ని ఎంచుకుని తనకు పరిచయమున్న పేకాటరాయుళ్లను ఫోన్ ద్వారా సమీకరించుకుని మొబైల్ గ్యాంబ్లింగ్ ఆడిస్తున్నాడు. ముళ్ల పొదలు అధికంగా ఉన్న ప్రదేశాలను ఎంచుకుని అక్కడికి పేకాటరాయుళ్లను రప్పించి గ్యాంబ్లింగ్ కొనసాగిస్తున్నాడు. ఇలా... తాడిపత్రి, యాడికి, పెద్దవడగూరు మండలాల పరిధిలోని కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసుకుని అనంతపురం, తాడిపత్రి, కడప ప్రాంతాల నుండీ పేకాటరాయుళ్లను రప్పించి నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. గార్లదిన్నె పోలీసు స్టేషన్ పరిధిలో మొన్న జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనలో ఆ సర్కిల్ పోలీసులు బ్యిజీగా ఉన్నారని... ఇదే అదనుగా భావించి శింగనమల మండలం ఇరువెందుల గ్రామ శివార్లలో మొబైల్ గ్యాంబ్లింగ్ మొదలు పెట్టారు. ఈ సమాచారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ అందడంతో తన స్పెషల్ పార్టీ సిబ్బందిని మరియు అనంతపురము రూరల్ డిఎస్పి .వెంకటేశులు పర్యవేక్షణలో శింగనమల సర్కిల్ సి.ఐ కౌలుట్లయ్య, శింగనమల ఎస్సై శరత చంద్రల బృందంతో నిన్న అర్ధరాత్రి మెరుపుదాడు నిర్వహించి పట్టుకున్నారు.



### పేకాటరాయుళ్ల అరెస్టు వివరాలు:

రామ సుధాకర్ రెడ్డి, 60 సం.,లు, తాడిపత్రి పట్టణం
వై. సాయి కిరణ్, వయసుబీ 37 సం. లు తాడిపత్రి పట్టణం
యన్. కిరణ్ కుమార్, వయసుబీ 40సం.,లు, సోమనాథ్ నగర్, అనంతపురము,
షేక్ హాజీ వలీ, వయసు: 42 సం.,లు వినాయక నగర్, అనంతపురము
షేక్ కలిముల్లా, వయసు: 40 సం.లు, తాడిపత్రి పట్టణం
అట్ల శివ కుమార్, వయసుబీ 38 సం., లు, యర్రగుంట్ల గ్రామం, కడప జిల్లా
డి.మహబూబ్ బాషా, వయసు: 51 సం.లు, గుత్తి రోడ్డు, అనంతపురము

సి. అదినారాయణ, వయసుబీ 40 సం. లు, సంజీవ నగర్, తాడిపత్రి పట్టణం
బోయ మణి కంట, వయసు 34 సం.లు, నందలపడు గ్రామం, తాడిపత్రి మండలం, దేవరింటి చంద్ర శేఖర్, వయసుబీ 43 సం. లు, తాళ్ల ప్రొద్దుటూర్, ఆర్.ఎస్ కొండాపురం మండలం, కడప జిల్లా,వి.సుధాకర్ రెడ్డి, వయసు:30 సం.లు, తాళ్ల ప్రొద్దుటూర్, ఆర్.ఎస్ కొండాపురం మండలం, కడప జిల్లా
ఎ. విశ్వనాథ, వయసు 41 సం. లు, తాడిపత్రి పట్టణం,వి.రాము, వయసు: 42 సం. లు, తాడిపత్రి పట్టణం,డి.సుధాకర్ రెడ్డి, వయసుబీ 58 సం.లు, లావనూర్ గ్రామం, %=ా% కొండాపురం మండలం, కడప జిల్లా,డి. ఓబయ్య, వయసు 64 సం.,లు యర్రగుంట్ల మండలం, కడప జిల్లా,వై. నారాయణ, వయసు 56 సం.,లు ముదిగుబ్బ మండలం, శ్రీ సత్యసాయి జిల్లా,యస్. రామాంజినేయులు, వయసు 34 సం.లు, భవానీ నగర్, అనంతపురము, వి. జగదీష్, వయసు 40 సం.,లు., పుట్లూరు మండలం,యస్.వెంకట రెడ్డి, వయసు 40 సం. కడవకల్లు గ్రామం, పుట్లూరు మండలం,యం. శివ ప్రసాద్, వయసు సం. లు, పుట్లూరు మండలం, విజయ్ కుమార్ రెడ్డి, వయసు 29 సం.లు తాడిపత్రి పట్టణం,టి. మహబూబ్ బాషా, వయసు: 28 సం,లు, తాడిపత్రి పట్టణం, కె. వెంకట శ్రీకాంత్ రెడ్డి, వయసు 30 సం.,లు, తాడిపత్రి పట్టణం, జి. సోమ శేఖర్ రెడ్డి, వయసు సం.,లు తాడిపత్రి పట్టణం, యస్. ఖాసిం బాషా, వయసు: 40 సం.,లు, తపోవనం, అనంతపురము, ఉల్లికల్లు అది, వయసు: 38 సం.,లు రాచేపల్లి గ్రామం, శింగనమల మండలం.

అనంతపురము రూరల్ డిఎస్పి వెంకటేశులు పర్యవేక్షణలో జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందం మరియు శింగనమల సర్కిల్ సి.ఐ కౌలుట్లయ్య, శింగనమల ఎస్సై శరత చంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కూడేరు పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాజు

- సబ్ ఇన్స్పెక్టర్ వెళ్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు
- సాదర స్వాగతం పలికిన పోలీస్ సిబ్బంది
- మర్యాదపూర్వకంగా కలిసిన పలు పార్టీ నాయకులు
- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు సిఐ రాజు



కూడేరు, నవంబర్ 25 (అనంతప్రభ)
కూడేరు మండల కేంద్రములోని పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాజు సోమవారం రోజున పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ,గతంలో కూడేరు మండలం నందు ఎస్సైగా విధులు నిర్వహించడం జరిగిందని,మరి బదిలీపై కూడేరు మండలమునకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడం శుభ పరిణమామని ఆయన అన్నారు.కూడేరు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి అన్ని విషయాల్లో క్షుణ్ణంగా స్పష్టత ఉందని అదేవిధంగా శాంతిభద్రతల పట్ల విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని ఆయన అన్నారు.ప్రజలు కు అనునిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు, నూతన సీఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజు కు పోలీస్ సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు పూల హారాలతో శాలువాలు కప్పి ఆయనను అభినందించారు.ప్రజల సమస్యలపై ఏవైనా ఉన్నా జిల్లా ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు.కూడేరు పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాజు

# రాప్తాడు లో అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినోత్సవం



అనంతపురం, నవంబర్ 25 (అనంతప్రభ)
రాప్తాడు ఏరియాలోని బుడ్డప్ప నగర్ మరియు యన్. టి. ఆర్. కాలనీ నుండి అరువై జంటలు భార్య భర్తలు అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినాన్ని ఆర్. డి. టి.ఐదవ వ ప్రాంగణంలోని సమ్మిళిత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. హాజరైన సతిపతులకు బ్యాంగిల్ అండ్ స్టిక్ బ్యాలెన్సింగ్ గేమ్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు గెలుపొందిన సతీపతులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ ఆట ద్వారా కుటుంబంలో భార్య భర్తలిద్దరూ నూటికి నూరు పాళ్లు సమానమైన భాధ్య తీసుకొంటే కుటుంబంతో పాటు సమాజంలో కూడా విజయం సాదిస్తారని తెలియజేయడం జరిగింది. శ్రీమతి ఆదిలక్ష్మి సాట్ లీడర్ ఏరియా రిపోర్ట్ ప్రజెంటేషన్ చెయ్యడం జరిగింది, శ్రీమతి అనిత డబ్ల్యూ. ఆర్. పి.గారు పి. పి. టి ప్రజెంటేషన్ చేస్తూ చిత్రాలు ద్వారా విడియోల ద్వారా కుటుంబంలోను సమాజంలోన బాలికలు మహిళలు ఎదుర్కొంటున్న హింస వరకట్నం వేధింపులు, యాసిడ్ దాడులు, లైగిక దాడులు, మొదలగు అంశాలలో ప్రతి రోజు మహిళలపై జరుగుతున హింసలు అరికట్టుటకు. వారి రక్షణకు చట్టాలు శిక్షలు కళ్ళకు కట్టినట్లు తెలియజేశారు. .ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాప్తాడుడి. ఎస్. పి.శ్రీ వెంకటేశులు గారు మాట్లాడుతూ ఆర్. డి. టి సంస్థ షికారి కమ్యూనిటిలో చాలా మార్పు తెచ్చారని ఈ రోజు ఒక జంట ప్రోగ్రాంను నడిపించడం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# తండ్రికి అంత్యక్రియలు నిర్వహించిన కూతుర్లు



యాడికి, నవంబర్ 25 (అనంతప్రభ)
అనారోగ్యంతో మరణించిన తండ్రి అంత్యక్రియలను అశ్రు నయనాలతో కుమార్తెలు అంతక్రియలు నిర్వహించిన ఘటన యాడికి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలోని లాలెప్ప కాలనీలో చింతా కృష్ణమూర్తి (63) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మృతుడికి ముగ్గురు కూతుర్లు ఉండడం చేత మోయడానికి మనుషులు అవసరమై యాడికి మే ఐ హెల్ప్ యు మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులను సంప్రదించారు, విషయం తెలిసిన ఫౌండేషన్ సభ్యులు చింతా కృష్ణమూర్తి అంత్యక్రియల్లో పాల్గొన్నారు, అంతక్రియలకు ముందు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మనిషి చివరి మజిలీ కార్యక్రమాన్ని ఎవరైనా పాడె మోసిన ఏమీ కాదని కూతుర్లైనా, అల్లుళ్లయినా ఎవరైనా పాడే మోయవచ్చని అలా మోయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఇప్పటివరకు మా ఫౌండేషన్ ద్వారా దాదాపు 50 మందికి అంతిమ సంస్కారాలు చేశామని, ఎవరికి ఎటువంటి ఇబ్బంది ఎదురు కాలేదని ఫౌండేషన్ సభ్యులు చెప్పిన మాటలు విన్న చింతా కృష్ణమూర్తి కూతుర్లు కాలూరి మీనా, పుట్లూరు రాజేశ్వరి, చౌడం లత మరియు అల్లుళ్ళు పుట్లూరు చంద్రశేఖర్, కాలూరి గోవర్ధన్, మృతునికి కొడుకు వరుస అయిన బండారు సోమశేఖర్ పాడేమోసి అంత్యక్రియలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు మరియు వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బడిగించల వేణు, మెటికల చెన్నయ్య, పర్లపాటి మహేంద్ర, సాయి వరపు నాగరాజు, సాకరే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ్మోహన్, పోలిశెట్టి రామాంజనేయులు పాల్గొన్నారు

# 26న కలెక్టరేట్ వద్ద ఏపీ రైతు సంఘాలు, కార్మిక సంఘలా, మహాధర్నాకు కదిలిరండి



ఆత్మకూరు , నవంబర్ 25 (అనంతప్రభ)
రైతు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించాలని, కార్మిక హక్కుల కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ ఆపాలని, రేపు 26 తారీకు కలెక్టరేట్ దగ్గర ఏపీ రైతు సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆత్మకూరు మండల ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర కరపత్రాలు విడుదల చేయడం జరిగినది.
ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సనప నీలపాల రామకృష్ణ మాట్లాడుతూ,కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను పెడచెవిన పెట్టి దేశ సంపద అంతా కార్పొరేట్లకు దోచిపెట్టడం జరిగినది రైతులు, కార్మికులు ,వ్యవసాయ కూలీలు అప్పుల పాలవుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదు వ్యవసాయానికి సరైన బడ్జెట్ లేక గిట్టుబాటు ధర లేక నిల్వ ఉంచడానికి గిడ్డంగులు లేక రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వంప్రకటీంచిన మద్దతు ధరను కూడా ఇవ్వలేకపోతుందంటే ఈ ప్రభుత్వాలు రైతుల పైన కార్మికుల పైన ఏమాత్రం శ్రద్ధ ఉందో ఒకసారి గమనించాల్సిన పరిస్థితి ఉంది ఇప్పటికైనా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఆత్మబలిదానాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడాలని వ్యవసాయ కూలీలకు గ్రామస్థాయిలోనే పనులు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్మిక సంఘాల తరఫున డిమాండ్ చేయడం జరిగినది. రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, రైతులు గోపాల్ నాయక్, తులసినాయక్, వెంకటేష్ నాయక్, మల్లన్న, మల్లికార్జున, వెంకటేష్ నాయక్, ,తదితరులు పాల్గొన్నారు

# మల్లేశ్వర స్వామికి, అంగరంగ వైభవంగా, ప్రత్యేక పూజలు, నిర్వహించిన, కమిటీ సభ్యులు



మడకశిర, నవంబర్ 25 (అనంతప్రభ)
శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలో మల్లేశ్వర స్వామి దేవాలయంలో మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూలు పండ్లతో అలంకరించి గణపతి పూజ పుణ్య రుద్రాభిషేకం పంచామృతాభిషేకం ప్రత్యేక పూజలు గిరిజ కళ్యాణ మహొూత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున హాజరయ్యారు. అనంతరం పాల్గొన్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు శివశంకర్ తిప్పేస్వామి మల్లికార్జున పాల్గొన్నారు.

AP 4PG 26 11 2024 TUESDAY qxp_Layout 1 25-11-2024 10:06 PM Page 2



## యాడికిలో చురుగ్గా టీడీపీ సభ్యత్వ నమోదు




యాడికి, నవంబర్ 25 (అనంతప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో కొనసాగింది, ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా ఉంటుందని, సభ్యత్వం వ్యాలిడిటీ రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. టిడిపి సభ్యత్వాన్ని ప్రతి నాయకుడు, కార్యకర్తలతో చేపించాలని కోరారు. పార్టీ కమిటీలో ఉన్న సభ్యులందరూ తమ వార్డుల్లో సభ్యత్వాన్ని చురుకుగా చేపించాలని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, టౌన్ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, మైనార్టీ అధ్యక్షుడు సుభాన్, మేస్త్రి చంద్ర, మధురాజు, బొట్టు శేఖర్, చందు, ఫిరోజ్, చంద్రశేఖర్ రెడ్డి, మునీంద్ర, ఉదయ్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కోన శివాలయంలో అన్నదానం



యాడికి, నవంబర్ 25 (అనంతప్రభ)

యాడికి మండల పరిధిలోని శ్రీ కోన రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం నాలుగవ సోమవారం పురస్కరించుకొని యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో 1996 - 97 వ సంవత్సరం పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కోన శివాలయంలోకి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పూర్వ విద్యార్థులు చేస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించారు

## రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ మంత్రి, ఎమ్మెల్సీలను మర్యాదపూర్వం కలిసిన కమ్మూరు నాగరాజు



కూడేరు, నవంబర్ 25 (అనంతప్రభ)

విజయవాడ వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయములో సోమవారం రోజున రెవిన్యూ శాఖ మాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ ను ఎక్సైజ్ మరియు గనుల శాఖ మాత్యులు శ్రీ కొల్లు రవీంద్ర ను, జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ పెద్దలు బీద రవిచంద్ర యాదవ్ ను ఎమ్మెల్సీ బి.టి నాయుడు ను, శ్రీ రాంభూపాల్ రెడ్డి ని తెలుగుదేశం పార్టీ నాయకులు కమ్మూరు నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## పశువులకు వైద్య చికిత్సలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్వేత



కూడేరు, నవంబర్ 25 (అనంతప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళ సముద్రం పశు వైద్య కేంద్రం నందు పశు వైద్య అధికారిని డాక్టర్ శ్వేత సోమవారం రోజున పశువులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. సీజన్ ల్లో ప్రబలుతున్న వ్యాధుల పట్ల పశువుల రైతులకు అవగాహన కల్పించారు. పశువుల రైతులు పశువైద్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తీసుకువచ్చిన పశు వులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిని డాక్టర్ శ్వేత, బ్రహ్మయ్య, పశువుల రైతులు ఉన్నారు.

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



కూడేరు, నవంబర్ 25 (అనంతప్రభ)

కూడేరు మండలం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాజు పదవి బాధ్యతలు చేపట్టడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.గతంలో సీఐగా విధులు నిర్వహించిన సిఐ శివరాముడు సత్యసాయి జిల్లా ముదిగుబ్బకు బదిలీ కావడం జరిగినది,ఆయన స్థానంలో కడప జిల్లా స్పెషల్ బ్రాంచ్లో విధుల నిర్మిస్తున్న సిఐ రాజును కూడేరు కు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు మండల వ్యాప్తంగా భారీగా తరలివచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి,కడదరకుంట వడ్డే తిమ్మప్ప,ఎంఎం పల్లి దేవేంద్ర,గోటుకూరు జయరాం చౌదరి, మహమ్మద్ భాష, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం పల్లి పూజారి రాజు,ఇప్పేరు దానిమీక,మరుట్ల రవి, జయపురం పరంధామ, ఇప్పేరు తిరుపతయ్య,వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా చురుగ్గా సాగుతున్న గడ్డి, కంపచెట్ల తొలగింపు పనులు

- రాష్ట్ర ఆర్థిక మంత్రి ఆదేశాలతో రోడ్డుకు ఇరువైపులా కంప చెట్టు తొలగిస్తున్న దృశ్యం
- ఐదవ రోజు చురుగ్గా సాగుతున్న మరమ్మత్తు పనులు
- ప్రజాసేవలో గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి, అభినందించిన ఆయా గ్రామాల ప్రజలు



కూడేరు, నవంబర్ 25 (అనంతప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు జయపురం, చోళసముద్రం గ్రామాల మధ్య ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకు గడ్డి, కంప చెట్టు పెరిగిపోవడంతో స్థానిక సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపుల మరమ్మత్తు పనులను ఐదవ రోజు కొనసాగుతున్నాయి. ప్రజలు వివిధ పనుల మీద నిత్యం కూడేరుకు వెళ్ళు ప్రయాణికుల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు దగ్గర ఉండి మరమ్మత్తు పనులు పరిరక్షిస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా మరమ్మత్తు పనులు చేయిస్తు ప్రజా సేవ కు అంకితమయ్యారు. ప్రజల ప్రయాణ రవాణా సౌకర్యార్థం ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తారు రోడ్డుకు ఇరువైపులా పెరిగినటువంటి కంప చెట్లను అలాగే పెరిగిన పోయినటువంటి గడ్డిని జెసిబి లతో తొలగిస్తున్నారు.

## సర్వేనెంబర్ 535లో సాగు చేస్తున్న పేదలకు భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించండి



కూడేరు, నవంబర్ 25 (అనంతప్రభ)

కూడేరు మండలంలోని సర్వే నెంబర్ 535లో సాగు చేస్తున్న పేదలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరారం చెల్లించి భూమికి బదులు భూమి ఇవ్వాలని ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు అరవకూరు కడదరకుంట గ్రామాల పేదలు గత 40 సంవత్సరాల నుండి పెద్ద పెద్ద కొండలు గుట్టలు చదురు చేసుకుని సాగు చేసుకుని సాగుకు ఉపయోగపడరకంగా సాగులోకి తెచ్చారన్నారు. అయితే అప్పటినుంచి రెవెన్యూ అధికారులకు పెట్టు ఎన్నిసార్లు అర్జీలు పెట్టుకున్న పట్టాలు ఇవ్వాలని ఆన్లైన్ నమోదు చేయాలని రెగ్యులర్గా అధికారులకు మెమొరాండాలు విన్నవిచ్చుకున్నప్పటికీ ఇప్పటివరకు వాళ్లకు న్యాయం చేయలేదు అన్నారు. ఇప్పటికైనా అందులో సాగు చేసినటువంటి పేదలకు విచారణ జరిపించి సాగులో ఉన్న ప్రతి ఒక్కరికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కరీం సాబ్ , సహాయ కార్యదర్శి కే వెంకటేశులు, నాయకులు చిదంబరమ్మ, అలివేలమ్మ, శ్రీనివాసులు, రామాంజనేయులు, గంగాధర, చౌడన్న ,పరమేష్, అమ్మ దుర్గాదేవి, తదితరులు సాగుదారులు పాల్గొన్నారు.

## 26 తారీకు కలెక్టరేట్ దగ్గర ఏపీ రైతు సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలోమహా ధర్నా కార్యక్రమం



శింగనమల, నవంబర్ 25 (అనంతప్రభ)

రైతుపండించిన పంటలకుగిట్టుబాటుధరకల్పించాలని, కార్మిక హక్కుల కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటికరణ ఆపాలని, రేపు 26 తారీకు కలెక్టరేట్ దగ్గర ఏపీ రైతు సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సింగనమల మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది

ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,

కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా రైతులను కార్మికులను వ్యవసాయ కూలీలను పెడచెవిన పెట్టి దేశ సంపద అంతా కార్పొరేట్లకు దోచిపెట్టడం జరిగినది రైతులు, కార్మికులు ,వ్యవసాయ కూలీలు అప్పుల పాలవుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదు వ్యవసాయానికి సరైన బడ్జెట్ లేక గిట్టుబాటు ధర లేక నిల్వ ఉంచడానికి గిడ్డంగులు లేక రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వంప్రకటించిన మద్దతు ధరను కూడా ఇవ్వలేకపోతుందంటే ఈ ప్రభుత్వాలు రైతుల పైన కార్మికుల పైన ఏమాత్రం శ్రద్ధ ఉందో ఒకసారి గమనించాల్సిన పరిస్థితి ఉంది ఇప్పటికైనా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఆత్మబలిదానాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడాలని వ్యవసాయ కూలీలకు గ్రామసా-యిలోనే పనులు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్మిక సంఘాల తరపున డిమాండ్ చేయడం జరిగినది. పాల్గొన్నవారు

సింగనమల నియోజకవర్గ రైతుసంఘముఅధ్యక్షులు మధు యాదవ్,సీపీఐ సీనీయర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప,సింగనమల రైతు సంఘం మండల కార్యదర్శి కొండపల్లి చంద్రశేఖర్, మండల రైతు సంఘం అధ్యక్షులు బయన్న మరియు ,చెన్నప్ప,రవిందర్ రెడ్డి,కోనప్ప బాలిరెడ్డి,చితంబరప్ప,తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ సూచించిన ధరల కన్నా ఎక్కువగా వసూలు చేస్తున్నారు



శింగనమల, నవంబర్ 25 (అనంతప్రభ)

భారత కమ్యునిస్టు పార్టీ నేతలు ఎఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనాథ్ చౌదరి సీపీఐ మండల కార్యదర్శి వన్నూర్ స్వామి మాట్లాడుతూ. గార్లదీన్నే మండలం లో భారత్ గ్యాస్ ధరల గవర్నమెంట్ సూచించిన ధరల కన్నా ఎక్కువగా గ్రామాలలో వసూలు చేస్తున్నారు గ్యాస్ ధర 869 రూపాయలు ఉండగా గ్రామాలలో దాదాపు ప్రజల నుండి 950 నుండి 1000 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. దీని పైన కమలాపురం గ్రామం లో గ్యాస్ డెలివరీ నిర్వహణ వ్యక్తులను ప్రశ్నించగా 30 రూపాయలు డెలివరీ చార్జెస్ మరియు మిగితా డబ్బు మాకోసం మాకు జీతాలు తక్కువ ఇస్తున్నారు మాకు ఎలా అని అంటున్నారు. దీనిపైన ఎటువంటి సమాధానం. ఇవ్వకుండా కనీసం గ్యాస్ యాజమాన్యానికి సంబంధించిన వారి నంబర్స్ అడిగితే మాకు తెలీదు అనే సమాధానం చెబుతున్నారు. దీనిపైన భారత కమ్యునిస్టు పార్టీ ఆద్వర్యంలో సంబంధిత అధికారులకు తెలియజేస్తం అని మరియు అధికారులు స్పందించ కుంటే గ్రామాలలో ప్రత్యక్ష దాడులు చేస్తారు. కచ్చితంగా పార్టీ ఆద్వర్యంలో పెద్ద యెత్తున ప్రజలలో చైతన్యం తెప్పిసా-మని గ్యాస్ యాజమాన్య దోపిడలని అరికడుతం అని తెలియజేస్తున్న ఎం. శ్రీనాథ్ చౌదరి ఎఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి. వన్నూరు స్వామి సీపీఐ మండల కార్యదర్శి

## శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ విద్యార్థులు ఎన్ సిసి డే సందర్భంగా ర్యాలీ.




మడకశిర, నవంబర్ 25 (అనంతప్రభ)

ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఎన్సీసీ దోహద పడుతుందని హెడ్ కానిస్టేబుల్ సుందరం తెలిపారు . శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ చైర్మన్ న్యాయవాది రాధాకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ విద్యార్థులు ఎన్ సిసి డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్సీసీ దినోత్సవంలో స్థానిక పోలీస్ స్టేషన్ నుండి వాల్మీకి సర్కిల్ వరకు విద్యార్థిని 'విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు . అనంతరం వాల్మీకి సర్కిల్లో ప్రజలకు ఎన్ సి సి విద్యార్థులు అవగాహన కల్పిస్తూ కొన్ని కార్యక్రమాలు చేపట్టారు . ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ సుందరం మాట్లాడుతూ:- ఎన్ సీసీ క్రమశిక్షణకు మారుపేరని ఆయన తెలిపారు. ఎన్సీసీతో సేవాభావం పెరుగుతుంద న్నారు. శ్రద్ధ కళాశాల ప్రిన్సిపాల్ కాంత్ రాజ్ , ఎన్ సి సి టీచర్ చిరంజీవి లు మాట్లాడుతూ:- ఇదే శ్రద్ధ ఇంటలెక్చువల్ స్కూల్ విద్యార్థులు ఎన్ సిసి డే సందర్భంగా విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సచిన్ . పద్మ రాజ్ . శ్రీనివాస్ ' దేవరాజ్ నాయక్ .మల్లికార్జున ' సురేందర్ రెడ్డి . కీర్తి . మెలిన్ . ఎన్ సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## అహుడా చైర్మన్ టీసీ వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, నవంబర్ 25 (అనంతప్రభ)

అనంతపురం ఈరోజు అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
ఇవాళ తన ఛాంబర్ లో ప్రమాణ స్వీకారం చేసిన టీసీ వరుణ్
వరుణ్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి
టీసీ వరుణ్ పదేళ్ల పాటు పడ్డ కష్ట ఫలితానికి ఈ పదవి వచ్చింది
ఆయన కచ్చితంగా ఈ పదవికి వన్నె తెస్తారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి
అహుడాను ప్రక్షాళన చేసి.. మంచి పేరు తీసుకురావాలని సూచన

## శింగనమలలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



శింగనమల, నవంబర్ 25 (అనంతప్రభ)

శింగనమల మండల కేంద్రంలో సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో శింగనమల మండల వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో శింగనమల సిఐ కౌలుట్లయ్య,శింగనమల ఎస్సై శరత్ చంద్ర పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల అందరూ తప్పకుండా లైసెన్సు మరియు యూనిఫామ్ బండికి ఉండవలసిన పేపర్లన్నీ తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఆటోకు ముగ్గురు తప్ప ఎక్కువ మందిని ఎక్కించుకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

## ఎం ఆదినారాయణను ఘనంగా సత్కరిస్తున్న కాయల సురేష్ యాదవ్



శింగనమల, నవంబర్ 25 (అనంతప్రభ)

ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా యం. ఆదినారాయణ నియమించిన సందర్భంగా శింగనమల తెలుగుయువత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కాయల సురేష్ యాదవ్ మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ బాదుడే బాదుడు, ఇదేమి కర్మ మన రాష్ట్రానికి, సభ్యత్వ నమోదు, యువగళంపాదయాత్ర, కార్యక్రమాల్లో తూర్పుగా పాల్గొని పార్టీలో చేసిన పనికి గుర్తించి మంచి స్థానం కల్పించారుఅన్నారు ఈకార్యక్రమంలో తెలుగు యువత శింగనమల మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్,మిట్టాపవన్, డీలర్లు కె.సత్యనారాయణ, మసూద్ వలి,పోతలయ్య,బాబావలి,బాషా, కాయల నారాయణ స్వామి,బోయ నరేష్, కాయల శివశంకర్,షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు

## టిసి వరుణ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, నవంబర్ 25 (అనంతప్రభ)

చైర్మన్ గా ఈరోజు ప్రమాణ స్వీకారం చేసిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అమరాపురం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం



మడకశిర, నవంబర్ 25 (అనంతప్రభ)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికేనని మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గారు అన్నారు.

మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండలాలకు సంబంధించిన వివిధ సమస్యలపై ఎమ్మెల్యే వినతిపత్రాలను సోమవారం స్వీకరించారు.పింఛను మంజూరు చేయాలని, కొత్త ఇల్లు మంజూరు,ఇళ్ల బిల్లులు అందించాలని, తాగునీరు, సాగునీరు, వన్ బి, అడంగల్, ఈ పాసు పుస్తకం, తదితర సమస్యలకు సంబంధించిన వినతులు అధికంగా అందించినట్లు తెలిపారు.ప్రజలు అందించిన సమస్యలను పరిశీలించి దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుగారు మరియు గుండమల తిప్పే స్వామి,హామీ ఇచ్చారు.

AP 4PG 26 11 2024 TUESDAY qxp_Layout 1 25-11-2024 10:06 PM Page 3



## ఐదుగురు వన్య మృగ వేటగాళ్లు అరెస్ట్

### - 24 జింక చర్మాలు,2 కొమ్ములు స్వాధీనం.



ఉరవకొండ, నవంబర్ 25 (అనంతప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని వజ్రకరూరు మండలంలో యదేచ్ఛగా కొందరు వన్యమృగాలను వేటాడుతున్నారు. వన్య ప్రాణుల సంరక్షణ చట్టాన్ని యదే చ్ఛగా వారు ఉల్లంఘించి,జింకలను, దుప్పులను వేటాడి వాటి మాంసాన్ని భుజిస్తూ,జింకల చర్మాలను యదేచ్ఛగా అక్రమ రవాణా సాగిస్తున్నారు.

తాజాగా అటవీ శాఖ అధికారులకు కొందరు ఉప్పందించారు. ఈ క్రమంలో కొనకొండ్ల ప్రాంత పొలాలలో ఆ శాఖ అధికారులు దాడులు జరిపి 24 జింక చర్మాలను, రెండు కొమ్ములను స్వాధీనం చేసుకొని ఐదుమంది వేటగాళ్లను అరెస్టు చేసి రిమాండ్కు పంపించారు.ఇంత పెద్ద రాకెట్ జరుగుతున్నప్పటికీ అటు అటవీశాఖ అధికారులు గానీ ఇటు పోలీసులు గాని పట్టించుకోక పోవడం పెద్ద కొసమెరుపు. ఇంత పెద్ద దందా సాగుతున్నప్పటికి ఆశాఖాధికారులుచోద్యం చూసారన్న విమర్శలు ఉన్నాయి.ఎవరి అండదండలు వేటగాళ్లకు ఉన్నాయి అనే కోణంలో అటవీశాఖ అధికారులు వెల్లడించి, వన్య ప్రాణ సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలుపరిచే దిశగా ఆయా శాఖల అధికారులు చేపట్టాలని వన్యప్రాణా ప్రేమికులు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

అటవీ శాఖ అధికారుల పనితీరుపై సర్వత్రా అవినీతి ఆరోపణలను వన్యప్రాణ ప్రేమికులు వ్యక్తం చేస్తున్నారు.

## వజ్రకరూరులో టాయిలెట్ పై అవగాహన ర్యాలీ




ఉరవకొండ, నవంబర్ 25 (అనంతప్రభ)

వజ్రకరూరు మండలంలో టాయిలెట్ పై పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ టాయిలెట్ దినోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు.వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా, మండల స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకొని పారిశుద్ధ చర్యలు చేపట్టాలని ర్యాలీ నిర్వాహకులు ప్రజలను కోరారు.

## జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి..




పామిడి, నవంబర్ 25 (అనంతప్రభ)

పామిడి మండలం నందు పని చేస్తున్నటువంటి జర్నలిస్టులు అందరికీ ఇళ్ళ పట్టాలను మంజూరు చేసి గృహాలను నిర్మించాలని, అర్హులైన వారందరికీ భూ పంపిణీ కార్యక్రమంలో ప్రధాన్యత కల్పించి భూములను పంపిణీ చేయాలని సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు పామిడి తహాశీల్దార్ కు వినతీపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి వర్కింగ్ జర్నలిస్ట్ అయినటువంటి గద్దల మళ్ళీ, నాగరాజు, మురళి, శివ, రఫీ, సూరి, భీమ, రాచేపల్లి శీను, రమణారెడ్డి, సుబ్బు, గోపాల్ పాల్గొనడం జరిగింది..

# ట్యూటర్సా?చీటర్సా?!.

- ఏపీ 1982 విద్యా చట్టం ప్రకారంసెక్షన్ 32 కింద రిజిస్ట్రేషన్ తప్పనిసరి.
- అక్రమంగా ట్యూషన్ నిర్వహిస్తేమొదటి తప్పుగా 10,000 జరిమానా,రెండవసారి తప్పు చేస్తే రూ లక్ష జరిమానా
- పుట్టగొడుగుల్లా ప్రైవేటు మిషన్లు
- ట్యూషన్ ముసుగులో రేగుల తరగతులు నిర్వహణ.
- అనర్హులచే విద్యా బోధన.




ఉరవకొండ, నవంబర్ 25 (అనంతప్రభ)

ఉరవకొండ పట్టణంలో కొందరు ట్యూటర్స్ చీటర్స్ గా మారిపోయి తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తున్నారు. నవోదయ, కోరుకొండ సైనిక్ స్కూల్, గురుకుల పాఠశాలల ప్రవేశాలు కల్పిస్తామని నమ్మబలికి తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు దండుకొనిమోసపుకృత్యాలకు పాల్పడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు నిరోధించే దిశగా చర్యలు తీసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారు.

ఏపీ 1982విద్యా చట్టాలకు, విద్య హక్కు చట్టాలకు కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, ట్యూటర్లు యథే చ్ఛగా ఉల్లంఘిస్తున్నారు.

విద్యా హక్కు చట్టం సెక్షన్ 19 ప్రకారం పాఠశాలలకు గుర్తింపు పొందే హక్కు కల్పించింది. ఒక పాఠశాలను స్థాపించాలి అంటే తొలత రిజిస్ట్రేషన్ పొంది తర్వాత విద్యా హక్కు చట్టం సెక్షన్ 19 ప్రకారం గుర్తింపు పొందవచ్చు.గుర్తింపు పొందటానికి ప్రభుత్వ జీవో ఒకటి మేరకు స్కూలు భవనం లేదా లీజు భవనాలను తీసుకొని తొలత రిజిస్ట్రేషన్ చేయించి, పిమ్మట గుర్తింపు పొందవచ్చు.సెక్షన్ 23 ప్రకారం అర్హత పొందిన ఉపాధ్యాయులచే బోధన సాగించాలి. బిఈడి, టిటిసి, డిఈడి పూర్తి చేసిన వారు మాత్రమే బోధనార్హులు.

కొన్ని పాఠశాలల్లో అనర్హులచే బోధన సాగిస్తున్నారు.

ఇది ఇలా ఉంటే పట్టణంలో కొందరు అడ్డగోలుగా అక్రమంగా ట్యూషన్లు నిర్వహిస్తున్నారు. ఏపీ విద్యా చట్టం1982 సెక్షన్ 32 ప్రకారం ట్యూషన్ నిర్వాహకులు కూడా విధిగా రిజిస్ట్రేషన్ పొందాలి. అర్హత పొందిన ఉపాధ్యాయులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించాలి. బీ.ఈ.డీ,టిటిసి,డిఎడ్ చేసిన వారు మాత్రమే బోధనా అర్హులు. స్థానిక మార్కండేయ స్వామి దేవస్థాన సమీపంలో ప్రతిభ స్టడీ సర్కిల్ పేరిట ఓ వ్యక్తి ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా ట్యూషన్ నిర్వహిస్తున్నారు

ఈయన డి.ఈ.డి మాత్రమే చేశారు ఇతను ఎనిమిది, తొమ్మిది,పది తరగతులకు బోధించరాదు. ఇతను ఎలాంటి బోధన అర్హతలు లేని వ్యక్తులచే బోధన సాగిస్తున్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు మాయ మాటలు చెప్పి

చెప్పించి, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులను ట్యూషన్లకు రప్పించుకొని అడ్డగోలు బోధన సాగిస్తున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల నుంచి టీసీలు తెప్పించి, గుట్టు చప్పుడు కాకుండాదూరప్రాంతాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించినట్లు రికార్డులు సృష్టించి రెగ్యులర్గా తర్ఫీదు ఇస్తున్నారు.

ట్యూషన్ మసుగులో రెగ్యులర్ తరగతులు నిర్వహిస్తున్నారు.

సెక్షన్ 19 ప్రకారం గుర్తింపు లేకుండా అలాగే ఏపీ విద్యా చట్టం 1982 సెక్షన్ 32 మేరకు రిజిస్ట్రేషన్ పొందకుండా ట్యూషన్ నిర్వహిస్తే మొదటి తప్పుగా భావించి పదివేల రూపాయలు జరిమానా, రెండవసారి తప్పిదం చేస్తే లక్ష రూపాయలు జరిమానా విధిస్తారు.

రిజిస్ట్రేషన్ చేయించకుండా, బోధనా సామర్థ్యం లేని వ్యక్తుల చేత బోధన సాగిస్తూ, పిల్లలకు తల్లిదండ్రులకు మాత్రంప్రవేశ పరీక్షల్లో సీట్లు గ్యారెంటీ ఇప్పిస్తామని కల్లి బొల్లి మాటలు చెబుతూ, చెప్పిస్తూ తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ట్యూషన్ నిర్వాహకులపై విద్యాశాఖ అధికారులు ఉక్కు పాదం మోపాలనితల్లిదండ్రులు కోరుతున్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్..



గుంతకల్లు, నవంబర్ 25 (అనంతప్రభ)

గుంతకల్లు మండలం పరిధిలోని బుగ్గ సంగాల గ్రామం నందు వేలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి వారి దేవస్థానం నందు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేంద్ర గౌడ్ మరియు రామగౌని కుటుంబ సభ్యులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్ సోదరులు తెదేపా సీనియర్ నాయకులు హరినాథ్ గౌడ్ మరియు రాణా ప్రతాప్ గౌడ్ వారి తల్లిదండ్రులు అయిన కీర్తిశేషులు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్ రామచంద్ర గౌడ్ మరియు ఆదెమ్మ గార్ల పేరు పైన కార్తీక మాసం 4వ సోమవారం సందర్బంగా అన్నదాన కార్యక్రమం చేయించడం జరిగింది.ముందుగా మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ ఆయన సతీమణి సుమిత్రమ్మ గార్లకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలకడం జరిగింది.

ఆ సంగమేశ్వరుడిని దర్శించుకుని,పండితుల మధ్య జితేంద్ర గౌడ్ దంపతులు ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది.అనంతరం ఆలయానికి తరలివచ్చిన భక్తాదులకు జితేంద్ర గౌడ్ దంపతులు స్వయాన వారి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గుంతకల్లు మండలం మరియు బుగ్గ సంగాల గ్రామ తెదేపా శ్రేణులు, పరిసర ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## 26న జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జిల్లాస్థాయి జూడో పోటీలు

### - రెండు రోజులపాటు జూడో లీగ్ పోటీలు.

### - బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు



ఉరవకొండ, నవంబర్ 25 (అనంతప్రభ)

ఈనెల 26 నుంచి 27 తేదీ వరకు రెండు రోజులపాటు ఉరవకొండ జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లాస్థాయి జోనల్ జూడో ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జూడో కోచ్ వై పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ రూరల్ జూడో లీగ్ పోటీలు బాల బాలికలకు జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 26, 27వ తేదీల్లో రెండు రోజులపాటు జూడో పోటీలు నిర్వహిస్తామన్నారు. జూడో చాంపియన్షిప్ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి బాల బాలికలు పాల్గొంటారన్నారు. జూడో టీమ్స్ ఇలా ఉన్నాయన్నారు. 1. జడ్పీహెచ్ఎస్ స్కూల్ రుద్రంపేట2. కేజీబీవీ ఉరవకొండ 3. జడ్పీహెచ్ఎస్ స్కూల్ పెనకచర్ల 4. ట్రైబల్ వెల్ఫేర్ అనంతపురం 5. ఉరవకొండ జూడో క్లబ్ 6 గవర్నమెంట్ హై స్కూల్ పామిడి 7.ఉరవకొండ జూడో క్లబ్ తరఫున పట్టణములో ఉన్న స్కూళ్లలో నిర్వహించే టోర్నమెంట్లో పాల్గొంటారన్నారని జూడో కోచ్ పురుషోత్తం తెలిపారు. మరిన్ని వివరాలకు9701774625 సెల్ నంబర్ ను సంప్రదించాలని కోచ్ పురుషోత్తం తెలిపారు.

## వైవీఆర్ త్వరగాకోలుకోవాలని పూజలు.



ఉరవకొండ, నవంబర్ 25 (అనంతప్రభ)

గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి ఆరోగ్యము త్వరగా మెరుగయ్యి నియోజకవర్గానికి రావాలని వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపేట వద్ద శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లో చికిత్స పూర్తయ్యి ఆరోగ్యంగా తిరిగిరావాలని పూజలు చేశారు.

అలానే నియోజకవర్గంలో పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా వుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామరంగారెడ్డి గోపాల్ రెడ్డి జ్ఞానేశ్వర్ ప్రహల్లాధ వేంకటేశ్వర్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పి సి పిఎన్డిటి చట్టం గురించి అవగాహన




ఉరవకొండ, నవంబర్ 25 (అనంతప్రభ)

రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. పావని సిబ్బంది తో నెలవారీ సమీక్ష సమావేశం (సెక్టార్ మీటింగ్)నిర్వహించారు. ఈ సమావేశంలో డా. పావని సిబ్బందికి పి సి పిఎన్డిటి చట్టం గరించి ప్రజలకు అవగాహన కలిగించాలని, అలాగే బాల్యవివాహలపై కూడా అవగాహన కలిగించాలని సూచించారు. ఆలాగే ఎన్ సిడి సర్వేను వేగవంతం చేయాలని ప్రతి రోజు5 గృహాల సర్వే పూర్తి చేయాలన్నారు. విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కమిటీ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఇమ్యునైజేసెషన్ (టీకాలు)పెండింగ్ క్లియర్ చేయాలని రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమంలో స్కూల్ మరియు అంగన్వాడీ పిల్లల స్క్రినింగ్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎం డి. షఫీ సూపర్ వైజర్లు శేఖర్ స్వర్ణలత, ఏఎన్ఎం లు పాల్గొన్నారు









## ఒత్తిడి తగ్గించుకోవాలా? మాగిన అరటిపండు తినేయండి - ఇంకా లాభాలెన్నో!



ఎల్లో కలర్ లో నిగనిగలాడుతూ ఉంటేనే కొంతమంది అరటి పండ్లు తింటారు. వాటి మీద ఏ కొంచెం మచ్చ కనిపించినా, పండిపోయినా తినకుండా పక్కన పడేస్తారు. మాగిన అరటి పండు తినాలంటే చాలా మందికి అసలు నచ్చదు. వాసన, రంగు చాలా వేరుగా ఉంటుంది. కానీ మాగిన అరటి పండు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పండులో విటమిన్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉన్నాయి. బాగా పండిన అరటి పండులో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదు బాగా పండిన అరటిపండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుంచి బయటపడేందుకు ఇవి సహాయపడతాయి.

కణాలు దెబ్బతినకుండా నిరోధిస్తుంది

జీర్ణం సులభం

మాగిన అరటి పండులో ఉండే స్టార్చ్ ఫ్రీ షుగర్ గా మార్చబడుతుంది. దీని వల్ల సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి కూడా అందుతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవాళ్ళు పండిన అరటిపండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

గుండెకి మేలు

అతిగా పండిన అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి తింటే కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

గుండె మంట తగ్గిస్తుంది

ఇవి తింటే గుండెల్లో మంట సమస్యను అధిగమించవచ్చు. నిజానికి ఇవి యాంటాసిడ్ గా పని చేస్తాయి. ఇందులో ఉండే గుణాలు పొట్ట లోపలి పొరను హానికరమైన యాసిడ్స్ నుంచి రక్షిస్తాయి. ఇవి తింటే ఎసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

క్యాన్సర్ ని నివారిస్తుంది

బాగా పండిన అరటి పండ్ల తొక్కపై ప్రత్యేక రకమైన పదార్థం ఏర్పడుతుంది. దీన్ని ట్యూమర్ నెక్రొసిస్ ఫ్యాక్టర్ అంటారు. ఇది క్యాన్సర్, ఇతర అసాధారణ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది.

కండరాల నొప్పి తగ్గిస్తుంది

కండరాల నొప్పితో బాధపడుతుంటే మీకు పండిన అరటిపండు చక్కగా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో పొటాషియం ఉంటుంది. ఇది కండరాల నొప్పి, తిమ్మిరి నుంచి ఉపశమనం పొందటంలో సహాయపడుతుంది.

ఎన్ని తినాలి?


అరటిపండ్లలో అధికంగా ఫైబర్ ఉంటుంది. వీటిని అతిగా తింటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఎక్కువగా తింటే పళ్ళు పుచ్చిపోతాయి. నిద్ర ఎక్కువగా ఉంటుంది. మైగ్రేన్ ఉన్న వాళ్ళు రోజుకి ఒకటికి మించి తింటే ఇతర సమస్యలకు దారితీస్తుంది. అందుకే రోజుకి రెండుకు మించి అరటిపండ్లు తినకుండా ఉండటమే మంచిది. ఇది తిన్న తర్వాత గోరు వెచ్చని నీటిని తాగితే జలుబు, దగ్గు వంటివి రాకుండా ఉంటుంది.

AP 4PG 26 11 2024 TUESDAY qxp_Layout 1 25-11-2024 10:06 PM Page 4



# జీవితంలో అసలు పెళ్లి చేసుకోను.. మెగా హీరోయిన్ సంచలన నిర్ణయం.. కారణం అతడేనా?





అయిన పెళ్లి గురించి నేటి యువత ఆలోచించడం లేదు. ప్రస్తుతం జీవన విధానం, ఉద్యోగాల ప్రభావం వల్ల చాలా మంది ఇండిపెండెంట్ గా ఉండాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అమ్మాయిలు.. అబ్బాయిలు పెళ్లి చేసుకోకుండా సింగిల్ గా ఉండిపోతున్నారు. ఇలాంటి వాళ్లల్లో సినీ సెలబ్రిటీలు కూడా ఉన్నారు. పెళ్లి చేసుకుంటే తమ కెరీర్ ఎక్కడ దెబ్బతింటుందని, పెళ్లిళ్లకు దూరంగా ఉన్నవారు కొందరైతే.. తాము జీవితంలో పెళ్లి చేసుకోమంటూ స్టేట్మెంట్ ఇచ్చేవారు మరికొందరు. అలా తాను జీవితంలో పెళ్లి చేసుకోనంటూ యంగ్ హీరోయిన్ షాకింగ్ స్టేట్మెంట్ ఇచ్చింది. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు?

ఆ హీరోయిన్ ఎవరో కాదు.. మలయాళం హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మీ ఈ అమ్మడు మలయాళంలో క్రేజీ హీరోయిన్గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులోనూ 'గాడ్సే', 'అమ్ము' తదితర చిత్రాల్లో నటించి మెప్పించింది. ఈ సినిమాకు సంబంధించిన అదికారిక ప్రకటన కూడా వచ్చేంది. మూవీపై హైప్స్ క్రియేట్ అయ్యేలా పోస్టర్ ను కూడా విడుదల చేశారు మూవీ మేకర్స్. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది విడుదల కాబోతుంది.

ఇదిలా ఉంటే.. తాజాగా ఐశ్వర్య లక్ష్మి ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పెళ్లి విషయంలో సంచలన నిర్ణయం తీసుకున్నట్లు షాకింగ్ కామెంట్స్ చేసింది. చిన్నతనంలో తాను పెళ్లి చేసుకోవాలని చాలా కలలు కన్నానని, కానీ పెద్దాయాక తన ఆలోచన విధానం వారిలో పెళ్లి చేసుకున్న వారు సంతోషంగా లేరని, వారు రాజీ పడి జీవిస్తున్నారని తన కనిపించిందని ఐశ్వర్య తెలిపారు. దీంతో తాను జీవితంలో పెళ్లి చేసుకోవద్దని నిర్ణయించుకున్నానని, అయితే ఈ నిర్ణయానికి తాను తేలికగా తీసుకోలేదని , అన్ని ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి.

తనకు వివాహ వ్యవస్థ పై నమ్మకం లేదని, ఇది భావోద్వేగా పూరితమైన ఎంపిక కాదని షాకింగ్ కామెంట్స్ చేశారు ఐశ్వర్య లక్ష్మి. తన చుట్టూ ఉన్న వారిలో ఎన్నో విషయాలను తాను గమనించాననీ, పెళ్లి చేసుకున్నా తర్వాత వారు తమ ఐడెంటిటీని కోల్పోతున్నారని తెలిపారు. ఆ సమయంలోనే జీవితంలో వివాహం అనేది అవసరమా అని తనకు తానే ప్రశ్నించుకున్నారని తెలిపారు.

కొన్ని సంవత్సరాల ముందు కూడా పెళ్లి చేసుకోవాలని ఆలోచన వచ్చిందని, ఆ సమ–యంలో ఓ మ్యాట్రిమోనీ వెబ్సైట్లో తన ప్రొఫైల్ ను పెట్టానని తెలిపారు కానీ చాలామంది అది ఫేక్ ప్రొఫైల్ అని తనని రిజెక్ట్ చేశారని, పెళ్లిపై తన అభిప్రాయం మారడంతో ప్రొఫైల్ ను డిలీట్ చేశానని తెలిపారు. ఈ కామెంట్స్ తో తన అభిమానులు షాక్ కు గురవుతున్నారు. ఇదిలా ఉంటే తమిళనాడుతో ఆమె ప్రేమలో ఉందని గత కొంతకాలంగా రూమర్స్ వస్తున్నాయి అయితే .. ప్రస్తుతం ఐశ్వర్య మాటలతో.. అదంతా పుకార్లేనని వెల్లడవుతుంది. మీరు ఏమైనా పెళ్లిపై ఇలాంటి షాకింగ్ కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది ఐశ్వర్య లక్ష్మి.




# విజయ్ పార్టీలోకి ఆర్కే రోజా?.. ఆఫర్ ఇదే, వైసీపీ ఫైర్ బ్రాండ్ షాకింగ్ డెసిషన్



ఒకప్పుడు సౌతిండియాలో తిరుగులేని స్టార్ హీరోయిన్గా వెలుగొందారు రోజా. ఇండస్ట్రీలో గాడ్ ఫాదర్ లేకపోయినా తన కృషి, పట్టుదలతో ఈ స్థాయికి చేరుకున్నారు. సౌత్లోని అందరు స్టార్ హీరోలతో నటించి శెభాష్ అనిపించుకున్నారు. కెరీర్ పీక్స్లో ఉన్న దశలోనే దర్శకుడు ఆర్కే సెల్వమణితో ప్రేమలో పడి సుదీర్ఘకాలం డేటింగ్ తర్వాత ఇద్దరు ఒక్కటయ్యారు. రాజకీయాలపై తొలి నుంచి ఆసక్తి ఉండటంతో తెలుగుదేశం పార్టీలో చేరారు.

చంద్రబాబు నాయుడు తదితర టీడీపీ పెద్దల ప్రోత్సాహంతో ఆ పార్టీ మహిళా విభాగానికి అధ్యక్షురాలిగానూ పనిచేసి ఎన్నో ప్రజా పోరాటాలు చేశారు. 2009లో టీడీపీ అభ్యర్ధిగా చంద్రగిరి నుంచి పోటీ చేసి ఓటమి పాలైన రోజా.. తర్వాతి కాలంలో తెలుగుదేశానికి రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరాలనుకున్నారు. అయితే నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆకస్మిక మరణంతో కాంగ్రెస్లో పరిస్థితుల దృష్ట్యా ఆమె తన ఆలోచన విరమించుకున్నారు. అనంతరం వైఎస్ జగన్ సారథ్యంలోని వైసీపీలో చేరారు.

ఫైర్బ్రాండ్గా దూకుడుగా ఉండే ఆమెను జగన్ బాగా ప్రొత్సహించారు. ప్రత్యర్థులపై వాడి వేడి విమర్శలు చేయడంలో రోజా ఎప్పుడూ ముందుంటారు. 2014లో నగరి నుంచి గెలిచి తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు రోజా. అప్పుడు వైసీపీ ప్రతిపక్షంలో ఉండటంతో జగన్ ఆదేశాల మేరకు ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశారు. 2019 ఎన్నికల్లో నగరి నుంచి మరోసారి విజయం సాధించారు.

ఆ ఎన్నికల్లో వైసీపీ సైతం అధికారంలోకి రావడంతో ఆమెను ఏపీఐఐసీ ఛైర్పర్సన్గా నియమించారు జగన్. అనంతర కాలంలో జరిగిన మంత్రి వర్గ విస్తరణలో రోజాకు పర్యాటక, యువజన వ్యవహారాల శాఖను అప్పగించారు జగన్. అయితే 2024 ఎన్నికల్లో రోజా ఓటమి పాలవ్వడంతో పాటు హ్యాట్రిక్ సాధించాలన్న ఆమె కలలు కల్లలయ్యాయి. ఓటమి తర్వాత ఎక్కువగా ఇంటికే పరిమితమవుతున్న రోజా.. ఇటీవల మళ్లీ యాక్టీవ్ అవుతున్నారు.

అయితే కూటమి ప్రభుత్వం దెబ్బకు రోజా.. ఏపీ రాజకీయాలకు గుడ్ బై చెప్పి తమిళనాడు పొలిటిక్స్లో ఎంట్రీ ఇస్తారని ప్రచారం జరిగింది. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ స్థాపించిన పార్టీలో ఆమె చేరుతారంటూ వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రోజా స్పందించారు. దివంగత జయలలిత తనను అన్నాడీఎంకేలో జాయిన్ అవ్వమని స్వయంగా అడిగారని కానీ ఏపీకి ఏదో చేయాలనే ఉద్దేశంతో తిరస్కరించానని రోజా తెలిపారు. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆంధ్రప్రదేశ్ను వదిలి వెళ్లేది లేదని ఆమె తేల్చిచెప్పారు. ఇక ఇళయ దళపతి పార్టీపై గురించి రోజా మాట్లాడుతూ.. విజయ్కి యూత్లో మంచి క్రేజ్ ఉందన్నారు. కానీ ఆయన సీఎం అవుతారో లేదో చెప్పలేమంటూ రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వరస కలుపుతూ పెళ్ళికి ముందు నాగ చైతన్యపై ఆ హీరోయిన్ పోస్ట్ వైరల్..



సినీ సెలెబ్స్, హీరో హీరోయిన్స్ లేదా ఇతర మేల్ అండ్ ఫీమేల్ ఆర్టిస్ట్ లు కొందరు ప్రేమ పెళ్లిళ్లు చేసుకుంటారని అందరికీ తెలిసిందే. కొందరు పెళ్లిళ్లు చేసుకుంటే ఇంకొందరు డేటింగ్స్ అంటూ లివిన్ రిలేషన్ లో కూడా ఉంటారు. అలా ప్రేమ నుంచి పెళ్లి వరకు వచ్చిన సినీ తారలు మాత్రం చాలా తక్కువ మందే ఉంటారని చెప్పాలి.

అలాంటి స్టార్ కపుల్ లో ఒకప్పుడు ఎంతోమందికి మోస్ట్ ఫేవరెట్ జంట ఎవరైనా ఉన్నారు అంటే వారు ఖచ్చితంగా అక్కినేని నాగ చైతన్య అలాగే టాప్ హీరోయిన్ సమంతల జోడి అనే చెప్పాలి. ఈ ఇద్దరు ప్రేమించి పెళ్లి చేసుకొని కొన్నాళ్లు ఎంతో హ్యాపీ లైఫ్ ని లీడ్ చేశారు . కానీ ఏమైందో తెలీదు కానీ సడెన్ గా విడాకులు అంటూ అందరి హృదయాలు ముక్కలు చేశారు.

ఇక ఎవరి లైఫ్ వాళ్ళు చూసుకుంటూ మూవ్ ఆన్ కాగా సమంత సినిమాలు, వెబ్ సిరీస్ లు అని ఫుల్ బిజీగా అయ్యిపోయింది. నాగ చైతన్య కూడా సినిమాలు సహా వెబ్ సిరీస్ తో ఓటిటి ఎంట్రీ కూడా ఇచ్చాడు. ఈ తర్వాత మళ్ళీ చైతు షాకింగ్ గా రెండో పెళ్లి వార్తని అనౌన్స్ చేసి ట్విస్ట్ ఇచ్చాడు. టాలెంటెడ్ నటి శోభిత ధూళిపాళని తాను పెళ్లి చేసుకోబోతున్నట్టుగా ప్రకటించి కొత్త జీవితానికి నాంది పలికాడు నాగచైతన్య.

ఈ ఎపిసోడ్ తర్వాత మళ్ళీ సమంత విషయంలో అక్కినేని నాగార్జున అండ్ ఫ్యామిలీని లాగుతూ తెలంగాణ రాజకీయ నాయకులు షాకింగ్ కామెంట్స్ చేయడం జరిగింది. ఇలా ఎట్టకేలకి అన్నీ దాటుకొని ఇపుడు ఫ్యామిలీ అంతా పెళ్లి పనుల్లో బిజీగా ఉంటే ఓ యంగ్ హీరోయిన్ నాగ చైతన్యని వరుస పెట్టి పిలుస్తూ క్రేజీ పోస్ట్ పెట్టడం సోషల్ మీడియాలో కొంచెం అటెన్షన్ ని తెచ్చుకుంది.

కాగా ఆ హీరోయిన్ ఎవరో కాదు అదే నాగ చైతన్య, సమంత కాంబినేషన్ లో వచ్చిన భారీ హిట్ చిత్రం "మజిలీ" లో రెండో హీరోయిన్ గా నటించిన నార్త్ బ్యూటీ దివ్యాన్షా కౌశిక్. ఈమె నాగ చైతన్యని మాయా అంటూ ఆప్యాయంగా పిలుస్తూ తమ సినిమా నుంచి ఓ పిక్ పెట్టి మరీ పోస్ట్ చేసింది. అయితే ఇక్కడ అంత కంగారు పడాల్సిన పని లేదు ఎందుకంటే నాగ చైతన్య పుట్టినరోజుకి ఈ రకంగా ఆమె పిక్ పెట్టి విష్ చేసింది.

అయితే సరిగ్గా పెళ్లి పనుల్లో ఉన్న సమ–యంలో నాగ చైతన్యని పూర్ణా మాయా అంటూ పిలుస్తూ పోస్ట్ చేయడం ఏంటా అనే ప్రశ్నలు కూడా కొందరు ఫన్నీగా వేసుకుంటున్నారు. అయితే ఈమె పెట్టిన పోస్ట్ మాత్రం వెంటనే మంచి అటెన్షన్ ని తెచ్చుకొని వేల కొద్దీ లైక్స్ ని అందుకుంది. ఇక ఈ యంగ్ హీరోయిన్ రీసెంట్ గానే నిఖిల్ నటించిన అపుడో ఇపుడో ఎపుడో అనే సినిమాలో నెగిటివ్ రోల్ చేసి పలకరించింది.

# మెకానిక్ రాకీ రివ్యూ అండ్ రేటింగ్

హైదరాబాద్ లోనే కాలేజీ చదువుతూ చదువుతూ తనకి ఆ చదువు సరిగా అబ్బకపోవడంతో రాకీ(విశ్వక్ సేన్) ని తన గ్యారేజ్ లోనే మెకానిక్ గా పెట్టేస్తాడు వాళ్ళ నాన్న(నరేష్). అలా తన గ్యారేజిలో మెకానిక్ పనులు , ఇంకోపక్క డ్రైవింగ్ స్కూల్ పెట్టుకొని వచ్చే కస్టమర్స్ కి డ్రైవింగ్ నేర్పిస్తూ విశ్వక్ సేన్ లైఫ్ లీడ్ చేస్తాడు. ఈ సమయంలో మాయ(శ్రద్ధా శ్రీనాథ్) ఓ ఇన్స్యూరెన్స్ ఏజెంట్ ని అంటూ అక్కడ డ్రైవింగ్ నెక్కుర్చుకోవడం కోసం వస్తుంది. ఆమెకి డ్రైవింగ్ నేర్పించే సమయంలో విశ్వక్ సేన్ తన గతాన్ని చెప్పడం స్టార్ట్ చేస్తాడు.

అందులో తన లవ్ ప్రియా (మీనాక్షి చౌదరి) తో లవ్ ట్రాక్ ఏంటి? అలాగే ఆమె అన్నయ్య(విశ్వదేవ్ రాచకొండ) తో స్నేహం, వాళ్ళ కుటుంబానికి జరిగిన విషాదం అలాగే విశ్వక్ సేన్ కి కూడా జరిగిన ఓ విషాదం తర్వాత మరిన్ని సమస్యల్లో పడతాడు. హైదరాబాద్ లోనే పేరు మోసిన ల్యాండ్ బ్రోకర్ రంకిరెడ్డి(సునీల్) తో వైరం ఏంటి? దానికి మించి విశ్వక్ సేన్ ఎదుర్కొన్న పీకల్లోతు కష్టాల నుంచి ఎలా బయటపడతాడు అనేది సినిమాలో మెకానిక్ రాకీ అసలు కథ..


విశ్వక్ సేన్ కి మాస్లో మంచి ఫాలోయింగ్ ఉంది. అలాగే తన స్క్రిప్ట్ సెలక్షన్ కూడా బాగుంటుంది అని ఒక మార్క్ కూడా ఉంది. కానీ తన లైనప్ పరమ రొటీన్ గా మారింది ఏంటని చాలా మంది ఈ సినిమా ట్రైలర్ చూసి అనుకోని ఉంటారు. అయినప్పటికీ ఏదో చేసి రిలీజ్ కి తీసుకొచ్చాడు మాస్ కా దాస్. కాగా ఆ ట్రైలర్ లలో చూపించినట్టుగానే పరమ రొటీన్ గా చికాకు తెప్పించేలా వెరీ బిలో యావరేజ్ గా ఫస్టాఫ్ అంతా సాగుతుంది.

కొన్ని సీన్స్ అంత నవ్వు కూడా తెప్పించవు, పాటలైతే అనవసరంగా సినిమాని సాగదీసినట్టుగా అనిపిస్తాయి. అలాగే అంతా ఫ్లాట్ కథనంలా కొనసాగుతూ ఒక బోర్ ఫస్టాఫ్ లా అనిపిస్తుంది. ఇక ఇంటర్వెల్ కి వచ్చే నాటికి చిన్నగా ఓ ట్విస్ట్ తో ఆత్రుత మొదలవుతుంది. ఇలా ఒక డల్ ఫస్టాఫ్ చూసిన తర్వాత ఆడియెన్ కి సెకండాఫ్ నుంచి మొదలవుతుంది అసలు ట్రీట్మెంట్. పూర్తిగా ఫస్టాఫ్ కి భిన్నంగా క్రేజీ లెవెల్లో సెకండాఫ్ స్క్రీన్ ప్లే కనిపిస్తుంది.

ఇక్కడ విశ్వక్ సేన్ స్క్రిప్ట్ సెలక్షన్ తప్పు కాదు అని థియేటర్ లో ఆడియెన్స్ తమ మైండ్ సెట్ మార్చుకొని ఆద్యంతం నెక్స్ట్ ఏం జరుగుతుంది అని ఆసక్తిగా ఎదురు చూస్తారు. కాగా ఈ క్రమంలో వచ్చే కొన్ని మైండ్ బ్లాకింగ్ ట్విస్ట్ లు నెక్స్ట్ లెవెల్లో ఉంటాయి. కొన్ని రోల్స్ ని అయితే అసలు ఆ రేంజ్ లో ఊహించలేం. వీటితో మాత్రం ఒక పక్కా పైసా వసూల్ సినిమా చూసిన అనుభూతి. ముఖ్యంగా మాస్ ఆడియెన్స్ కి ఈ సినిమా బాగా ఎక్కుతుంది. ముఖ్యంగా సెకండాఫ్ ని దర్శకుడు రవితేజ ముళ్ళపూడి సాలిడ్ థ్రిల్ ఎలిమెంట్స్ తో డిజైన్ చేసి మంచి ట్రీట్ అందించాడు. వీటి అన్నిటిని మించి వీరు ఇచ్చిన ఆన్లైన్ స్కామ్ అలర్ట్ మెసేజ్ దానిని మాస్ స్క్రీన్ ప్లే తో చెప్పడం బాగుంది.

ఇక నటీనటుల పెర్ఫామెన్స్ ల విషయానికి వస్తే.. ఈ సినిమాలో మెయిన్ లీడ్ అంతా మంచి నటన అందించారు అని చెప్పాలి. సినిమాలో హైలైట్స్ అండ్ సర్ప్రైజ్ మాత్రం విశ్వక్ సేన్ అండ్ శ్రద్ధా శ్రీనాథ్ లు అని చెప్పాలి. సెకండాఫ్ లో తమ రోల్స్ లో వారు చూపించిన షేడ్స్ అయితే అదిరిపోయాయి. అప్పటి వరకు ఒక యాంగిల్ లో కనిపించిన వీరు తర్వాత వారిలోని గ్రే షేడ్ ని అద్భుతంగా పండించారు.

విశ్వక్ సేన్ అయితే తన మాస్ కా దాస్ అనే ట్యాగ్ కి పక్కా నిర్వచనంగా కనిపిస్తాడు. తన డైలాగ్స్ కానీ లుక్స్, ఫైట్స్ ఇంకా పలు ఎమోషనల్ సీన్స్ ని చాలా బాగా చేసాడు. ఇంకా యంగ్ బ్యూటీ మీనాక్షి చౌదరి మంచి రోల్ డీసెంట్ నటనతో పాటు సెకండాఫ్ లో విశ్వక్ తో ఓ సాంగ్ లో డాన్స్ అదరగొట్టి గ్లామర్ షో కూడా చూపించి ఆకట్టుకుంటుంది. ఇక 35 చిన్న




కథ కాదు ఫేమ్ యువ నటుడు విశ్వదేవ్ రాచకొండ ఈ సినిమాలో మంచి రోల్ లో కనిపించాడు. అలాగే విలన్ రోల్ లో సునీల్ ఇంప్రెస్ చేస్తాడు. ఇంకా నరేష్, హైపర్ ఆది, వైవా హర్షలు నవ్విస్తారు.

సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే.. సినిమాలో ప్రొడక్షన్ వ్యాల్యూస్ బాగున్నాయి. నేపథ్యానికి తగ్గట్టుగా గ్యారేజీ సెట్స్, మిడిల్ క్లాస్ ఇంట్లో సెటప్ లు ఇలా ఆర్ట్ వర్క్ బాగుంది. అలాగే ఎడిటింగ్ లో పాటలు అన్నీ తీసేసినా పర్వాలేదు. అలా చేస్తుంటే కథనం ఇంకా గ్రిప్పింగ్ గా మారి ఉండొచ్చు. జేక్స్ బీట్స్ బాగున్నాయి. సెకండాఫ్ లో స్క్రీన్ ప్లే నడిపించిన విధానం బాగుంది. ఇంకా నటీనటుల కాస్ట్యూమ్స్, డైలాగ్స్ బాగున్నాయి. సినిమాటోగ్రఫీలో కొన్ని షాట్స్ కొత్తగా ట్రై చేశారు.

ఫైనల్ గా చూస్తే.. ఓ సాధారణ మెకానిక్ షెడ్ లో మెకానిక్ డ్రైవింగ్ స్కూల్ నడుపుకునే కుర్రాడు ఇచ్చిన మాస్ ఎంటర్టైనర్ ఇది అని చెప్పొచ్చు. ఎక్కువ రివీల్ చేయకూడదు కానీ సెకండాఫ్ లో విశ్వక్ రోల్ హైలైట్ గా కనిపిస్తుంది. సినిమాలో టచ్ చేసిన సోషల్ ఇష్యూ దాని అనుగుణంగా మాస్ ట్రీట్మెంట్ డెఫినెట్ గా థ్రిల్ చేస్తుంది. కాకపోతే సినిమాలో ఫస్టాఫ్ మాత్రం ఆకట్టుకోదు. ఇది పక్కన పెడితే థియేటర్స్ లో క్రేజీ ట్విస్ట్ లతో మాస్ కథనంని ఇష్టపడే ఆడియెన్స్ మెకానిక్ రాకీ ని తప్పకుండా వీక్షించవచ్చు.

PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com